విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 4 ఆగస్టు, 2025 4 పేజీలు

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నెల్లూరు సిటీ కోటమిట్ట చేపల మార్కెట్ సెంటర్ నుండి షాదీ మంజిల్ మీదుగా విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పలువురు వామపక్ష నాయకులు మాట్లాడుతూపగలు ఒక యూనిట్ రేటు,రాత్రి ఒక యూనిట్ రేటు, రోజుకో యూనిట్ రేటు నిర్ణయించేందుకే స్మార్ట్ మీటర్లను తీసుకువచ్చారు అని వామపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు.అదాని లాంటి కార్పొరేట్ కంపెనీలకు విద్యుత్ సంస్థను అప్పగించడానికి స్మార్ట్ మీటర్లను రంగంలోకి తెచ్చారు. ప్రజలపై భారాలు మోపే విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు తక్షణమే ఆపాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నెల్లూరు సిటీనిరసనకార్యక్రమంచేపట్టడంజరిగిందని ఈ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలను ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ పంపిణీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉందని దానిని అదాని లాంటి కార్పొరేట్ కంపెనీల వశం చేసేందుకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు రంగంలోకి తీసుకువచ్చారని అన్నారు. విద్యుత్ పంపిణీ పేరుతో కార్పొరేట్ కంపెనీలు మరింత దోపిడీ చేస్తాయని అన్నారు. పగలుపూట ఒక యూనిట్ రేటు రాత్రిపూట ఒక యూనిట్ రేటు రోజుకో యూనిట్ రేటు స్మార్ట్ మీటర్ల ద్వారా నిర్ణయిస్తారని తెలిపారు. ఫోన్ రీఛార్జ్ మాదిరిగా రీఛార్జి చేయించుకునే పరిస్థితి కల్పిస్తారని అన్నారు. ప్రజల నెత్తిన గుది బండగ మారే స్మార్ట్ మీటర్లు తక్షణమే బిగించే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల పేర్లతో అదనపు భారాలు కరెంట్ బిల్లుల్లో మోపుతున్నారని వాటిని రద్దుచేసి కరెంటు చార్జీలు తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఐక్యంగా స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని అప్రమత్తంగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలోసిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సిరాజ్ సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు యానాదయ్య, ఎస్యుసిఐ నాయకులు బసవరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు షేక్.షాన్వాజ్, సుబ్బారాయుడు, అజీజ్,షేక్ ఫయాజ్,హ్యూమయున్, ఇస్మాయిల్,అశోక్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల సహకారంతో సర్వేపల్లి అభివృద్ధి

విశాలాంధ్ర -ముత్తుకూరు :సర్వేపల్లి నియోజకవర్గం లో ఉన్న థర్మల్, పామ్ ఆయిల్ పరిశ్రమలన్నీ ఆయా ప్రాజెక్టుల కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను సర్వేపల్లి నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. శనివారం తాళ్లపూడి గ్రామంలో ఏడాది సువారి పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లపూడి గ్రామ అభివృద్ధికి విజయసాయిరెడ్డి తన స్వగ్రామమైనందుకు రెండు కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ నిధులు అలాగే ఉన్నాయని వాటిని టెండర్లు పిలిచి గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, డ్రైనేజీ కాలువలు కూడా నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పరిశ్రమలు థర్మలు ప్రాజెక్టుల యాజమాన్యాలు పి ఫోర్ లో భాగంగా గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిఎస్ఆర్ నిధులను తమ ప్రధాన కార్యాలయాలు ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయని అక్కడ ఒక ఖర్చు చేసుకుంటామని చెబితే తాము ఒప్పుకునేది లేదని సర్వేపల్లి నియోజకవర్గం లో ఉన్న ప్రాజెక్టులు పరిశ్రమలు అన్ని సిఎస్ఆర్ నిధులను పి4 లో భాగంగా స్థానికంగానే ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జెమిని పామాయిల్ ఫ్యాక్టరీ బ్రహ్మ దేవం గిరిజన కాలనీ దత్తత తీసుకోవడం జరిగింది అన్నారు. అలాగే సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు కూడా ప్రస్తుతం 40 ఆరో ప్లాంట్లను కూడా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. తాను 40 ఏళు గా సర్వేపల్లి రాజకీయాల్లో ఉన్నానని తన హయాంలో ఏనాడు అధికారులు సస్పెండ్ అయిన దాఖలాలు లేవన్నారు. అయితే గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో సర్వేపల్లి శాసనసభ్యులు ఒత్తిడి మేరకు అధికారులు చేసిన తప్పిదాల కారణంగా ఎమ్మార్వోలు, డిప్యూటీ తాసిల్దారులు, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగుల సైతం సస్పెండ్ అయ్యారని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వ భూములను స్వాహా చేసిన ఘనత కూడా ఆయన దేనిని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ,పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాబులు, పరుశురాం, కృష్ణయ్య, సునీల్, సుధీర్, నాయకులు మునుకు రవికుమార్ రెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మునుకూరు మురళీధర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, సతీష్, అక్కయ్య గారు ఏడుకొండలు, సుంకర శ్రీనివాసులు, రాగాల శివకృష్ణ, శోభన్, జనార్ధన్, ఖాదర్ బాషా, దీనయ్య, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలను కాపాడే మహత్తరమైన శక్తి

అవయవదానానికే ఉంది: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజల ప్రాణాలను కాపాడే మహత్తరమైనశక్తి అవయవదానానికేఉందని, అవయవదానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు.ఆదివారంజాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో కార్పొరేట్ వైద్యశాలలు, ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ ఆనంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని కలెక్టర్, కమిషనర్, వైద్యులు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అవయవదానంపై అవగాహన చాలా తక్కువగా ఉందని, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపే ఈ గొప్ప కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు.జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, వైద్యులు కూడా తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. నెల్లూరు ప్రధాన ప్రభుత్వ వైద్యశాలలో ప్రతిరోజు కూడా సుమారు1000 మందిరోగులు వస్తుంటారని, వీరందరికీ అవయవదానంపై అవగాహన కల్పించేందుకు హాస్పిటల్ వైద్యులు, మెడికల్ కళాశాల వైద్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఒకరి అవయవ దానం పదిమంది జీవితాల్లో వెలుగులు నింపుతుందని, అపోహలు వీడి అవయవ దానం గొప్పతనం తెలుసుకొని ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తొలుత విశాఖపట్నం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వైద్యులు రాంబాబు అవయవ దాన ప్రాధాన్యతను, అవయవ దానం చేసే ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థి దశ నుంచే అవయవదానంపైకల్పించాలని,భారత దేశంలో ప్రతి సంవత్సరం ఐదు లక్షల మందిఅవయవాలకొరతతో చనిపోతున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా జీవన్ థాన్ ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ మహత్తర కార్యక్రమంలో పదిమంది ప్రాణాలు నిలబెట్టేందుకు ముందుకు రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఒక అవయవ దానం అంటే ఒక వ్యక్తి, వారి సమ్మతితో, వారి అవయవాలను చట్టబద్ధంగా తొలగించి మరొక వ్యక్తికి మార్పిడి చేయడానికి అనుమతించే ప్రక్రియ, ఇక్కడ దాత జీవించి ఉండవచ్చు లేదాచనిపోయి ఉండవచ్చు దగ్గరి బంధువు కావచ్చని వివరించారు. అవయవ దానం అనేది స్వచ్ఛందంగా ప్రభుత్వ నిబంధనల మేరకు జరిగే ప్రక్రియ అని,దళారులు మాటలువిని మోసపో వద్దని డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. అనంతరం జ్యోతి అనే మహిళ బ్రెయిన్ డెడ్ తో మరణించగా ఆమె అవయవాలను దానం చేసి పలువురు జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె భర్త వెంకట రమణను కలెక్టర్, వైద్యులు ఘనంగా సత్కరించారు. ఇదే స్ఫూర్తి పదిమందిలో కలగాలని వారు సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిఎం అండ్ హెచ్వో సుజాత, వైద్యులు మాధవి, రాజేశ్వరి, శ్రీరామ్ సతీష్, దొరసానమ్మ,సతీష్, రంజిత్, నర్సింగ్ విద్యార్థులు,ఆసుపత్రుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణం కలిగి ఉండాలి:పోర్ట్ సీఈవో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :ప్రతివిద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణం కలిగి ఉండాలని నాయకత్వం అనేది ఒక పదవి కాదని అది ఒక ప్రభావశీల భాధ్యత అని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు.ఆదివారం అదానీ వరల్డ్ స్కూల్లో నిర్వహించిన విద్యార్థి విభాగాల నాయకుల పదవీ ప్రమాణ స్వీకార వేడుకలునిర్వహించారుఅందులో భాగంగా భాగంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులను ఉద్దేశించి సీఈఓ తన సతీమణి చాందిని పటేల్తో కలిసి విద్యార్థి నాయకులకు బ్యాడ్జిలను ప్రదానం చేసి, అధికారికంగా నాయకత్వ పదవులకు నియమితులైన విద్యార్థులకు ప్రమాణ స్వీకారం చేశారు.అదానీ ఫౌండేషన్ అకడమిక్ మేనేజర్ విరాజ్ వోరా మాట్లాడుతూ

గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

విశాలాంధ్ర- పీలేరు పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ ఏడాది 2025 -26 నమిగిలి ఉన్న 126 సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తులు చేయుటకు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ కరుణా తెలిపారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ ఇందులో ఐదవ తరగతికి 47 ఎస్సీ సీట్లు,ఆరో తరగతికి ఎనిమిది ఎస్సీ 1 ఎస్టీ సీట్లు, ఏడవ తరగతికి 17 ఎస్సీ సీట్లు, 9వ తరగతికి 8 ఎస్సీ సీట్లు,ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ గాను 42 ఎస్సీ,ఎస్టీ 1, ఓసి 1 సీట్లు ఉన్నట్లు వెల్లడించారు విద్యార్థి ఆధార్ కుల ధృవీకరణ పత్రం చరవాణి నంబర్ తో సహా పాఠశాల నందు నేరుగా సంప్రదించవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలి

బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్

విశాలాంధ్ర-మదనపల్లె: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల కు ప్రాధాన్యత ఇవ్వాలని, దాంతోపాటు బీసీల జనాభా దామాషా ప్రకారం ఆయా రాజకీయ పార్టీలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లను కేటాయించాలని బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధనకు తాము ఎన్నో ఏళ్లుగా పోరాటాలు సాగిస్తూ ఉన్నామన్నారు. తమ పోరాట ఫలితంగా బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారందరూ ఏకతాటిపై వచ్చి తమ సత్తాను చాటుతున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీలు సత్తా చాటి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కమిటీ నియమిస్తున్నట్లు తెలిపారు. బీసీల కు ఎలాంటి సమస్యలు వచ్చినా, ఏ ఇబ్బందులు తలెత్తినా తమ సంస్థ ముందుండి పోరాడుతుందని హామీ ఇచ్చారు. అనంతరం బిసి కమిటీలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

ఎంపీకి బెయిల్ మంజూరు కావాలని నాయకుల పూజాలు

విశాలాంధ్ర- పీలేరు: ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని వైసీపీ నాయకుల పూజాలు నిర్వహించినట్లు వైసీపీ నాయకులు తెలిపారు.కె వి పల్లి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వడ్డీ పల్లి నందు రామ్మోహన్ ఆధ్వర్యం లో నల్లగంగమ్మ గుడి నందు ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని ,కడిగిన ముత్యం వలె బయటకు రావాలని 70 కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నాగేశ్వర,భాస్కర్,ఈశ్వరయ్య,మురళి, చంద్రబాబు, సాయి, ఇక్బాల్, పవన్, మణి,మస్తాన్, కాలు, రమేష్, వెంకట రమణ,ప్రతాప్, రామయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో నల్ల గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-సంబేపల్లె: దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ఆదివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు బ్యాండ్ మేళాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

అధునాతన సౌకర్యాలతో కూడిన జీకే నేచర్ వ్యాలీ ప్రారంభం

ఒక్కో ప్లాటును సుమారు ఐదు కుంటలుగా విభజించి కొనుగోలుదారులకు అందు బాటులో - ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర- మదనపల్లె: అన్నమయ్య జిల్లా, మదనపల్లె పుంగనూరు జాతీయ రహదారికి నూతనంగా ఏర్పాటుచేసిన నేచర్ వ్యాలీ (జీకే ఎస్టేట్) ఆహ్లాదకర ప్రదేశంలో 45 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా రూపుదిద్దుకున్న ఈ నేచర్ ర్యాలీని ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేచర్ వ్యాలీలో ఉన్న అద్భుత సౌకర్యాలు పుంగనూరు రోడ్డుకు అతి సమీపంలో ఉన్న నేచర్ వ్యాలీలో పలు సౌకర్యాలు ఉన్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారి ప్రారంభం నుండి 50 అడుగుల రోడ్లు రెండు వైపులా ఉన్నాయి. వెంచరులోకి ప్రారంభం కాగానే సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి, ముఖ ద్వారాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారు. ముఖద్వారం నుండి ప్లాట్లు ఉన్న ప్రతిచోటకు విశాలమైన సీసీ రోడ్లను ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైటింగ్ కల్పించారు. వెంచర్ లో ఉన్న మామిడి, కానుగ చెట్లుతో పాటు పలు రకాల మొక్కలు, పూలచెట్లు ఉన్నాయి. సుమారు 5 కుంటల స్థలాల్లో ప్లాట్లను అందుబాటులోకి ఉంచారు. ఈ స్థలంలో రెండు కుంటల్లో మాత్రమే నివాస గృహం. ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ వంటి గృహాలను నిర్మించుకునే విధంగా నిర్ణయించారు. గృహాన్ని నిర్మించు కున్న తర్వాత మిగిలి ఉన్న చెట్లను తొలగిం చకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు. మిగిలిన మూడు కుంటల స్థలంలో వారికి నచ్చిన విధంగా పూల తోటలు, గార్డెన్, వాకింగ్ ర్యాక్, చిన్నపిల్లలు ఆడుకునే ఆటో వస్తువులు, జిమ్ చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇక్కడ స్విమ్మింగ్ పూల్, క్రీడా మైదానం, క్యాంప్ ఫైర్,పిల్లల ఆట స్థలం, లేక్ బోటింగ్, మినీ బార్,క్లబ్,వాటర్ బాడీ, పార్క్ టెంపుల్, ఇంటర్నేషనల్ స్కూల్, కమ్యూనిటీ హాల్, హాస్పిటల్ వంటి సౌకర్యాలను అందు బాటు లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరో ఏడాదిలోనే వెంచర్లో అన్ని ప్లాట్లను అమ్మివేసి పలు సౌకర్యాలను కల్పించనున్నారు. ముందుగా వెంచర్ యజమానులు గోపాలరెడ్డి, టి. కృష్ణప్ప నాయుడు (టికేఎన్) కుటుంబీకులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరు జాతీయ రహదారి నుండి 50 అడుగుల రహదారిని ఏర్పాటు చేసి, వెంచర్ చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడను ఏర్పాటు చేశామన్నారు. బెంగళూరు లాంటి మహానగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎన్నో ఏళ్ల అనుభవం ఉందన్నారు. అయితే నేచర్ వ్యాలీ ప్రత్యేకమైన వెంచర్. ఒక్కసారి పుంగనూరు రోడ్డులోని అతి సమీపంలో ఉన్న నేచర్ వ్యాలీని సందర్శించి, నచ్చితే ఇక్కడ ప్లాటును కొనుగోలు చేయాలన్నారు. పట్టణాల్లో రోజు రోజుకీ ట్రాఫిక్ పెరిగిపోతుందని, కాలుష్యం, సౌండ్, ఇరుకైన సందుల్లో నివాసం ఉండేవారు అనారోగ్యాలకు గురువుతున్నారు. ఎలాంటి ట్రాఫిక్, శబ్ద కాలుష్యం లేకుండా పచ్చని చెట్ల మధ్యన వెంచరును అందుబాటులోకి తెచ్చామని, ఇప్పుడున్న ధరలను పక్కన పెట్టి కొనుగోలుదారునికి ఇబ్బంది లేకుండా రేటును తగ్గించి స్థలాలను అమ్ముతున్నామన్నారు. ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గం మరియు అన్నమయ్య జిల్లా ప్లాట్స్ కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పిలేరు ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి, జనసేన నాయకులు రాందాస్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరాం, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వినియోగదారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ హామీలలో మరో ముందడుగు

సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం

పీలేరు టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు స్పోర్ట్స్ మల్లి

విశాలాంధ్ర- పీలేరు :కూటమి ప్రభుత్వ హామీలలో మరో ముందడుగు వేసి -అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసిన రాష్ట్ర ప్రభుత్వం. అమలు చేసిందని, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని ఒక్కటిగా నెరవేరుస్తున్నామని, ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీ అమలు జరుగుతుందనిపీలేరు టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు మల్లికార్జున (స్పోర్ట్స్ మల్లి) అన్నారు. టీడీపీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, ప్రత్యేక స్థానంఉంటుందని అన్నారు. పీలేరు నియోజకవర్గంలో కీలకమైన పదవులన్ని టీడీపీ కార్యకర్తలను గుర్తించి ఇవ్వడం జరుగుతున్నదని ఇందుకు పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేతుల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపించడం జరుగుతున్నదని తెలిపారు. గత వైసిపి పాలకుల వల్ల రాష్ట్రం అధోగతిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. ముఖ్యమంత్రి రైతు కుటుంబం నుంచి వచ్చిన వారే వారికి రైతుల కష్టాలు కన్నీళ్లు తెలుసు... వారి కష్టాలలో అండదండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని రైతులను నట్టేట ముంచిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అన్నదాతల కళ్ళల్లో సంతోషం... వారి కుటుంబాల్లో ఆనందమే ప్రభుత్వానికి ఆశీర్వచనంగా పాలను కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతుల కష్టాలను గుర్తెరిగి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వమని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. న్యాయ పరిపాలన,అభిరుద్ధి, సంక్షేమ%శీ% ఒక్క టీడీపీతోనే సాధ్యమని తెలిపారు.

మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలి

పెద్ద దర్గాలో ప్రార్థనలు చేసిన మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి: ఇటీవల అక్రమంగా అరెస్ట్ కాబడిన రాజంపేట పార్లమెంట్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలని కడప అమీన్ పీర్ పెద్ద దర్గా నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరూన్ బాషా ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసులు బనాయించి ఎటువంటి ఆధారాలు లేకుండా మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని ఆరోపించారు. మిథున్ రెడ్డికి ప్రజల ఆదరభిమానాలు ఉన్నంతవరకు ఇలాంటి కేసులు ఎన్ని బనాయించిన భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రజల ఆదరాభిమానాలు, అల్లా ఆశీస్సులు ఎల్లవేళల వారికి వారి కుటుంబానికి ఉండాలని ఈ రోజు కడపలోని అమీన్ పేర పెద్ద దర్గాలో ప్రార్థనలు నిర్వహించినట్లు వారు తెలియజేశారు. వారి వెంట కౌన్సిలర్ షబ్బీర్, అసద్, జబిల్లా, బేపారి అసద్ ఖాన్, ఫైజాన్, అబ్దుల్లా, ఆరిఫ్, నిసార్, సమీర్, అయ్యాజ్, అబ్దుల్లా, జావీద్, జమీర్, జియాల్లా,అఫ్రిడ్, అర్షద్ లు పాల్గొన్నారు

ఉప ఎన్నిక ప్రచారం మొదలుపెట్టిన టిడిపి అభ్యర్థి లతా రెడ్డి

విశాలాంధ్ర - పులివెందుల : పులివెందుల మండలంలో జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారాన్ని ప్రారంభించిన టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి మొదలుపెట్టారు. ఆదివారం పులివెందుల మండలంలోని అచ్చువెల్లి గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కానేపల్లి,అచ్చువెల్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి,గార్లతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని పులివెందుల జడ్పీటీసీ టిడిపి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నదని పులివెందుల మండల ప్రజల నుంచి అనూహ్య స్పందన కూడ మాకు లభిస్తుంది అని తెలియజేసారు..పులివెందుల మండలంలోని అచ్చువెల్లి పంచాయతీలోని ఉప్పరాంపల్లిగ్రామంలో రామాంజనేయులు, సుబ్బారా యుడు, జె.నరేంద్ర,జయరాజు, ప్రసాదు, గంగాధర్,చిన్న గంగాధర్, బాబు.రామకృష్ణ 10 కుటుంబాలు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, పులి వెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

నాయకత్వ లక్షణం కలిగి ఉండాలి:పోర్ట్ సీఈవో

(మొదటి పేజీ తరువాయి) ఈ వేడుక ప్రస్తుత విద్యా సంవత్సరంలోఒక ముఖ్యమైన మైలురాయిని తద్వారా విద్యార్థి నాయకులు తమ నేతృత్వంలోని పాఠశాలను విద్యార్థులను మరింత ముందుకు తీసుకు వెళ్ళాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనందుకుఅదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈవోకు అకడమిక్ మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు. అతి సామాన్య స్థితి నుండి ప్రస్తుత స్థానానికి ఆయన చేసిన అద్భుతమైన ప్రయాణం కృషి,పట్టుదల అంకితభావానికి నిదర్శనమని ఆమె అన్నారు.

ఎస్ఐ చేతుల మీదుగా కూచిపూడి కళాక్షేత్రం ప్రారంభం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు ఎస్సై శివ రాకేష్ చేతుల మీదుగా మనుబోలులో కూచిపూడి కళాక్షేత్రం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మనుబోలు గ్రామంలో ఇలాంటి కళాక్షేత్రాలు ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. నేటితరం బాలికలు ఆకర్షితులై ఇలాంటి శిక్షణ కేంద్రాల్లో శిక్షణ తీసుకొని మంచి స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. మండల వ్యాప్తంగా బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గురువులు సాంబశివరావు మాట్లాడుతూ మనుబోలులో నాట్య గురువులు సాంబశివరావు మాట్లాడుతూ కూచిపూడి కళాక్షేత్రం బ్రాంచ్ ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. నాట్య చారిని పృథ్వి పూర్ణిమ శ్రీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా బాలికలు పాల్గొని శిక్షణ పొందుతారని ఆశిస్తున్నాం అన్నారు. కూచిపూడి నాట్య ప్రభుత్వ కోర్సులైన సర్టిఫికెట్లు డిప్లమా కోర్సులు నేర్పించబడునని అన్నారు. అనేక మంది కూచిపూడి నాట్య గురువులను తమ కళాక్షేత్ర ద్వారా సార్ చేశామని తెలిపారు. భారతీయ కళలను గ్రామీణ స్థాయిలో అందరికీ తెలియాలని ఆశయంతో ఈ కలక్షత్రాన్ని ప్రారంభించాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వక్తలు పాల్గొని మాట్లాడుతూ కూచిపూడి కళాక్షేత్రాన్ని ప్రారంభించిన గ్రామంలో ప్రతి ఒక్కరు సభ్యుని యొక్క చేసుకోవాలని కోరారు. దాసరి భాస్కర్ గౌడ్, మల్లికార్జున, జనార్దన్ రెడ్డి ,సాని వెంకట రమణయ్య, రమేష్ రెడ్డి, పద్మనాభరెడ్డి, బోలా శీను, ముంగర రవీందర్ రెడ్డి, కుడుముల వెంకట రమణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు

ఉచిత విద్యుత్ పై నిరాశతో నేతన్నలు :పముజుల హరి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:గత వైసిపి ప్రభుత్వం లో 80,000 కుటుంబాలకు నేతన్న నేస్తం పథకం అమలు చేయబడింది. అట్లాగే 100 యూనిట్లు గతంలో ద్వితపక్షంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం మూడు లక్షల ఇరవై వేలు కుటుంబాలు ఉన్నాయని ప్రగల్బాలు పలికారు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత 50,000 కుటుంబాలకి 200 యూనిట్లు ఉచిత పట్టుకొని అమలు చేయడం చాలా ఆశ్చర్యంగా ఉంది. అద్దె ఇంట్లో మగ్గం నేసే నేతనులకు ఈ ఉచిత పథకాన్ని అమలు చేస్తే నేత నందు చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తారు అట్లాగే 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు పరచాలిచేనేతపై విధించిన జీఎస్టీ నీ వెంటనే రద్దు చేయాలి. పాలకమండలి ఎలక్షన్స్ వెంటనే జరపాలి అని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పముజులహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోళ్లపాడులో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ అని ఈ గడిచిన కాలంలో ప్రజలను ఎలా మోసం చేశారో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంత నష్టపోయారో ప్రజలకు వివరిస్తూ జగనన్న హయంలో నాడు సంక్షేమానికి సరైన నిర్వచనం అని ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకి వివరిస్తూ వలేటివారిపాలెం మండలంలోని లింగపాలెం పంచాయతి రాళ్లపాడు గ్రామం లో లిబాబు షూరిటీ - మోసం గ్యారెంటీలి కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనర సింహం , నియోజకవర్గం పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు గుత్తా గోపి,,ఇరపని అంజయ్య, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,పొట్టేళ్ల కిష్టయ్య, టెంకం కొండలరావు, ప్రగడ సుధాకర్,మర్రి అంజయ్య ,ఈర్ల అనీల్ ,ఎన్ శివరామరెడ్డి, నక్కా లక్ష్మీనరసింగరావు, మార్తాల ఉదయ్ కృష్ణారెడ్డి, మార్తాల చిన్న వెంకటేశ్వర్లు, చినబాబు, నక్కా మదన్మోహన్, మార్తాల శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దోప్పల మాలిని, నాగినేని ధనమ్మ, నాగినేని తిరుమల, నక్కా వీనమ్మ మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో ప్రజలకు అదనపు భారం

సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర శాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో ప్రజలకు అదనపు భారం అని, స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్లే ముద్దు అని సిపిఐ నెల్లూరు నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గాంధీ బొమ్మ నుంచి విఆర్ సి సెంటర్ వరకు నిరసనర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర శాయి మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లు వల్ల ప్రజలపై 15400కోట్లు భారం పడుతుందని, ప్రజలపై భారం మోగేందుకు గత ప్రభుత్వం సెకి ఒప్పందంలో 10,700కోట్లతో 20 ఏళ్ళు కొనసాగించేందుకు ఒప్పందం చేసుకుందని చెప్పారు.వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకుగత వైసిపిప్రభుత్వం నిర్ణయించు కుందని, ప్రజా ఉద్యమాలతో వెనక్కి తగ్గిందని,ఎన్నికల సమయంలో కరెంటు చార్జీలు పెంచమని ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారు. కానీ నేడు సర్ చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారం వేసేందుకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడటం దుర్మార్గమన్నారు. ఆనాడు అదానితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీనివలన వెయ్యి రూపాయలు వచ్చే కరెంట్ బిల్లు ఐదు వేలు వస్తుందన్నారు. ఇప్పుడు కరెంట్ వాడుకొని నెలకోసారి బిల్లు చెల్లించే వాళ్ళమని, రాబోవు రోజుల్లో మొబైల్ ఫోన్ కు రీఛార్జ్ చేసినట్లు చేసుకోవాలని,అర్ధరాత్రి కరెంటు పోతే రీఛార్జ్ చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. గతంలో నారా లోకేష్ ప్రతిపక్ష హోదాలో స్మార్ట్ పీటలు పగలగొట్టమని పిలుపునిచ్చి సంగతులు మరచిపోయి, ఈరోజు మంత్రిగా అయ్యాక ప ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించండి అని ఆదేశిస్తున్నారు. అంటే ప్రజల పైన వీరికి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని అన్నారు.అదే విధంగా నెల్లూరు జిల్లా జిల్లాకు చెందిన నాటి మాజీ మంత్రి నేటి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ స్మార్ట్ మీటర్ల పై హైకోర్టులో పిల్ వేసిన సంగతి కూడా మర్చిపోయి ఈరోజు వాటిని బిగించండి వాటి వలన అని ప్రజలకు లబ్ధి చేకూర్తుంది అనేటువంటిప్రగల్బాలు మాట్లాడుతున్నారు. ఏది ఏమైనా స్మార్ట్ మీటర్లను బిగిస్తే ప్రజా ఉద్యమం తప్పదని చంద్రబాబు నాయుడు గతంలో విద్యుత్ ఉద్యమం ఏ విధంగా అయితే బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమం జరిగిందో అదేవిధంగా రాష్ట్రంలో మరొక విద్యుత్ ఉద్యమం తప్పక చంద్రబాబునాయుడు ఎదుర్కోవాల్సి వస్తుందని అందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ప్రజల పక్షాన పోరాడేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర్ సహాయ కార్యదర్శి సిరాజ్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుజిలాని ఖాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షానవాజ్, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజుసిపిఐనగర నాయకులు వినాగేంద్ర, ప్రత్యూష్, సుబ్బారాయుడు, శాయి,రేవంత్, మురళి మహిళా సంఘం నాయకులు కె. వినోదిని, వనజమ్మ, సోఫియా, శాయిలత, సుహానా,ఏఐవై ఏఫ్ నాయకులుగౌస్, బాదుల్ల,అర్బన్ బ్యాంక్డైరెక్టర్లు నలగాళ్ల శ్రీనాథ్, వెంకటేశ్వర్లురావు,బి ఎస్ ఎన్ ఎల్ రిటైర్ ఉద్యోగ సంఘ నాయకులు షేక్ పీరాలతోపాటు అధిక సంఖ్యలో మహిళలుపాల్గొన్నారు.

తెలుగు సినిమాల ఖ్యాతిని పెంచిన

నటుడు బాలకృష్ణ : నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు చలనచిత్ర ఖ్యాతిని జాతీయస్థాయికి తీసుకెళ్లిన నటుడు నందమూరి బాలకృష్ణ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఉత్తమ తెలుగు సినిమా కేటగిరీలో బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరికి జాతీయఅవార్డురావడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి నటులు బాలకృష్ణ అనిఅయన అన్నారు. వయస్సు పెరిగే కొద్ది బాలకృష్ణ యువకుడిగా మారిపోతున్నారని కోటంరెడ్డి అన్నారు. జాతీయ అవార్డు రావడంతో నర్తకి సెంటర్లో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూరాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చింది ఎన్టీఆర్ అయితే చలన చిత్ర రంగాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఘనత బాలకృష్ణకి దక్కుతుందన్నారు.బసవతారకం హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు మంచి వైద్యాన్ని అందిస్తున్న బాలకృష్ణ.. కళామతల్లి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని వెల్లడించారు. ప్రత్యక్ష రాజకీయాలలోకి దిగి మూడుసార్లు ఎమ్మెల్యే అయిన ఏకైక సినీ నటుడు బాలకృష్ణ అంటూ ప్రశంసించారు. రాజధాని లో కూడా క్యాన్సర్ హాస్పిటల్ స్థాపించేందుకు బాలకృష్ణ ప్రయత్నాలు చేస్తున్నారనిత్వరలోనే హాస్పటల్ నిర్మాణం జరుగుతుందని కోటంరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న వాళ్లు, అభిమానులు ప్రజలు బాగుండాలని నిరంతరం కోరుకునే బాలకృష్ణ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోటంరెడ్డి ఆకాంక్షించారు. బాలకృష్ణతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం తన పూర్వజన్మలో చేసుకున్న అదృష్టం అన్నారు. దేహంలో ఊపిరి ఉన్నంతవరకు బాలకృష్ణ వెంటే నడుస్తానని ఈ సందర్భంగా కోటంరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీపీఐ మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి 40వ వర్ధంతి వేడుకలు పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యాలయం పెన్నా నగర్లో ఘనంగా సిపిఐ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, సీనియర్ కామ్రేడ్ గోపాలం రామకృష్ణలు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. వారు మాట్లాడుతూ పెద్ద పసుపులలో జన్మించిన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి భూస్వాముల కుటుంబంలో జన్మించారని, బిఏ వరకు చదివి ఆనాడు ప్రత్యక్ష విద్యార్థి ఉద్యమాలలో మరియు రైతాంగ ఉద్యమాలను నిర్వహించి నిర్బంధాల కాలంలో జైలు జీవితాన్ని గడిపి అక్కడ కమ్యూనిస్టుల సహవాసంతో మార్క్సిజం మాత్రమే సమ సమాజాన్ని నిర్మిస్తుందని నమ్మి ఆ మేరకు జైలు జీవితం అనంతరం ప్రొద్దుటూరు ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బాధ్యతలు చేపట్టి తనకు పెద్దలు ఇచ్చిన 600 ఎకరాల భూములను సిపిఐ ఉద్యమాలకు ఖర్చుపెట్టి నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. పోలీసుల నిర్బంధాలతో ఎనుముల కొట్టంలోనే తిండి, నిద్ర, కాల కృత్యాలు తీర్చుకొని కమ్యూనిస్టు పార్టీ కోసం జిల్లా నలుమూలల పార్టీ నిర్మాణాల కోసం, పీడిత ప్రజల కోసం వారి మాన ప్రాణాలను కాపాడడం కోసం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారు పూర్తి జీవితాన్ని అంకితం చేశారన్నారు. వివాహం చేసుకుంటే కమ్యూనిస్టు ఉద్యమానికి ఎక్కడ ఆటంకం ఏర్పడుతుందోనని ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలినటువంటి త్యాగధనుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారన్నారు. సిపిఐ గా కడప పార్లమెంట్ కు నాలుగు దఫాలుగా ఎంపీగా, ఒక దఫా ఎమ్మెల్సీగా ప్రజలు గెలిపించారన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వం నుంచి తనకు వచ్చే అలవెన్సులు అనంతరం వచ్చిన పింఛన్ ను సైతం పార్టీ కోసం ఖర్చు చేస్తూ కేవలం రెండు జతల దుస్తులు, తాను తొడిగిన చెప్పులు, కళ్ళజోడు, ఆయన చదివిన పుస్తకాలు వీటితోనే చివరి దశ వరకు గడిపాడని తదనంతరం వాటిని ఎవరికైనా అవసరం ఉంటే వినియోగించుకోమని వీలునామా సైతం రాసిన మహనీయుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి త్యాగమయమైనటువంటి జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయం అన్నారు. నేడు ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పక్క రాష్ట్రాలకు, పక్క దేశాలకు తరలి వెళ్తున్నారని ఈ దశలో ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారి పోరాటాలను ఆదర్శవంతంగా తీసుకొని సమాజం కోసం పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సమితి సభ్యులు చంద్రశేఖర్, మచ్చ శ్రీను, సోమల శ్రీనివాసులు రెడ్డి, ప్రమీల, సుజాత, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి చైతన్య, సమితి సభ్యులు మధు, ప్రభాకర్, నాగేంద్ర, అరుణ్, హర్షవర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, పట్టణ ఆఫీస్ బేరర్స్ నాని, మౌనిష్, తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్‌లో డిప్లొమా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్‌లోని పాలిటెక్నిక్ విభాగంలో డిప్లొమా ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం రోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. మొదటి సంవత్సరం విద్యార్థులకు స్నేహపూర్వకంగా స్వాగతం పలికేందుకు రెండవ మరియు మూడవ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-కావలి: సెప్టెంబరు 13 న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపినారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో సెప్టెంబరు 13 న శనివారం కావలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందు తుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు,ఎస్ సి,ఎస్ టి లకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ మెగా జాతీయ లోక ఆధాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపినారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా. కంచర్ల విజయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ "ఫ్రెషర్స్ డే అనేది విద్యార్థి జీవితంలో మరిచిపోలేని ఘట్టం. ఇది కొత్త పరిచయాలకు వేదికగా నిలుస్తుంది. విద్యార్థులు చదువులో మెరుగవడమే కాకుండా, తమ ప్రతిభను గుర్తించుకునే, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకునే అవకాశంగా ఈ రోజు ఉపయోగించుకోవాలి," అని అన్నారు. చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే దిశగా నిశ్చయబద్ధంగా ముందడుగు వేస్తున్నాం.. అని స్పష్టం చేశారు. డిప్లొమా స్థాయిలోనే విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అలవరచుకోవాలని, కాలేజీ అందిస్తున్న శిక్షణ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. "చదువుతో పాటు ఆనందించండి ఆనందిస్తూ నేర్చుకోండి నేర్చుకుంటూ విజయం వైపు అడుగులు వేయండి!"అని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ వేడుకలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శించారు. విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శనలు వేడుకకు ప్రాణం పోసినట్టు అయ్యాయి. వారు చూపిన ఉత్సాహం, ప్రతిభ, సమన్వయం ఈ వేడుకను ఘనవిజయంగా మార్చాయి.ఈ వేడుకలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. హరిబాబు, అన్ని విభాగాలలు, బోధనా బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారు.

పారిశుద్ధ్య కార్మికులపై మేస్త్రుల అరాచకం తగదు

విశాలాంధ్ర-కందుకూరు: పారిశుద్ధ్య కార్మికులపై మేస్త్రుల అరాచకం తగదు

కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు పనులు సక్రమంగా నిర్వహించడం వల్ల కందుకూరు మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. అటువంటి పారిశుద్ధ్య కార్మికులపై మేస్త్రులు పెత్తనం చెలాయిస్తూ వారిని అవమానపరిచే విధంగా వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరు సరికాదని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి కృష్ణ వై ఆనందమోహన్ లు అన్నారు. కోటారెడ్డిభవన్ లో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ అధ్యక్షతన శనివారం ఏఐటియుసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని మాట్లాడుతూ సచివాలయ శానిటరీ సెక్రటరీ లు ఉండగా పారిశుద్ధ కార్మికులకు మేస్త్రులుగా ఉన్న వ్యక్తులు పనులు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మేస్త్రిలు సైతం పారిశుద్ధ కార్మికుల లెక్కలోనే జీతాలు తీసుకుంటున్నారని అలాంటప్పుడు మేస్త్రీలు పనులు చేయకుండా పారిశుద్ధ్య కార్మికులపై పెత్తనం ఎలా చలా ఇస్తారని ప్రశ్నించారు. పారిశుద్ధ కార్మికులకు సమస్యగా మారిన మేస్త్రీల వ్యవహారంను పరిష్కరించాల్సిన కందుకూరు మున్సిపల్ కమిషనర్ కే అనూష పట్టించుకోకపోవడం సరికాదని వారు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సచివాలయ శానిటరీ సెక్రటరీలు అందరూ పనులను చెబుతున్న తరుణంలో ఇద్దరు సెక్రటరీలు పారిశుద్ధ్య కార్మికులకు పనులు చెప్పకుండా మేస్త్రీలను చెప్పమని మాదేమీ లేదు మేస్త్రీతే మీకు సెక్రటరీలు వారి మాట వినాల్సిందే అన్న ధోరణిలో దాదాపు ఐదు రోజుల నుంచి పారిశుద్ధ కార్మికులను ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు. పారిశుద్ధ కార్మికులపై మేస్త్రీలు చేస్తున్న పెత్తనాన్ని సంబంధిత అధికారులు కలుగజేసుకొని పరిష్కరించకపోతే పారిశుద్ధ కార్మికులదరినీ కలుపుకొని కందుకూరులో సమ్మె చేసేందుకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

డ్రైవర్లకు జీతాలు పెంచాలి

కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులలో ప్రథమంగా ట్రాక్టర్లకు డ్రైవర్లుగా వెళ్తున్న వారికి పారిశుద్ధ్య కార్మికులకన్నా రాష్ట్రంలో అన్నిచోట్ల జీతాలు ఎక్కువగా ఇస్తున్నారు.అయితే కందుకూరులో మాత్రం డ్రైవర్లకు కూడా పారిశుద్ధ కార్మికులకు ఇస్తున్న జీతాలు ఇవ్వటం సరికాదని వారికి వెంటనే జీతాలు పెంచాలని కోరారు

సమాజంలో అత్యున్నత గౌరవం గురువులకే సొంతం

- బిటిఏ 25వ వార్షికోత్సవ వేడుకలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి

8

విశాలాంధ్ర-కావలి: సమాజంలో అత్యున్నత గౌరవం గురువుల సొంతమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పెన్షనర్స్ భవనం నందు బిటిఎ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరైనారు. బిటిఎ సంఘం, ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చక్కగా వివరించారు. ఉపాధ్యాయులైన వారు జీవితానికి అంకురం వంటి వారని, విద్యార్థుల జీవితాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దగలవారని కొనియాడారు. గత ప్రభుత్వంలో టీచర్లు జీతాల కోసం ఎదురు చూసేవారని, నేడు 1వ తేదీనే జీతాలు అందుకుంటున్నారని తెలిపారు. టీచర్లకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యా శాఖ మంత్రి లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బీటీఏ సంఘం రాష్ట్రంలో బలమైన సంఘంగా, అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లోనూ, తెలంగాణ లో కూడా బీటీఏ సంఘం ఒక మహాశక్తిగా ఎదుగు తుందని తెలిపారు. ఒక మహిళను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఘనత ఒక బహుజన టీచర్ అసోసియేషన్ కు మాత్రమే దక్కుతుంది అని అన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో సంఘం బలోపేతానికి రాష్ట్ర శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని అదేవిధంగా బిటిఏ సంఘం ఆవిర్భవించిన నెల్లూరు జిల్లా సంఘానికి తలమానికంగా పనిచేస్తుందని కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు మణి సుబ్బు మాట్లాడుతూ నేటికీ జిల్లాలోని 36 మండలాల్లో క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వ నమోదు నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మాస ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి రాష్ట్ర శాఖ సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర నాయకులు విధిగా సంఘ సభ్యత్వ కార్యక్రమాల్లో, మండల కార్యాలయంలో విధిగా పాల్గొని జిల్లాని ముందు వరుసగా ఉంచాలని, అన్ని మండలాల్లో కాంపెయిన్ నిర్వహించి సత్తా చాటే విధంగా రాష్ట్ర నాయకత్వం మార్గదర్శనం చేయాలని కోరుకోరారు. ఈ సందర్భంగా అనేకమంది రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులను, రాష్ట్ర నాయకులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి పి ఆదినారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరుసగా మనోజ్ కుమార్, పి లక్ష్మయ్య, కట్టా రమేష్, ఎం.భాస్కర్ , వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యదర్శులు జిల్లా నాయకులు, జిల్లాలోని అన్ని డివిజన్లోని మండలాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవయవ దానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జీవన్ ధాన్ సంస్థ,అపోలో, మెడికవర్, కిమ్స్, నారాయణ, ఏసీఎస్ ఆర్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని వి ఆర్ సీ సెంటర్ నుంచి కస్తూరిభా కళాక్షేత్రం వరకు వాక్ థాన్ కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఓ నందన్, జీవన్ ధాన్ చీఫ్ ట్రాన్స్ ప్లాంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు, అపోలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ రంజిత్ రెడ్డి, కిమ్స్ హాస్పిటల్ సీ ఈ ఓ డాక్టర్ సతీష్, నారాయణ హాస్పిటల్ ఏ జి ఎం ఏసీ శేఖర్ రెడ్డి తో పాటు ప్రముఖ వైద్యులు అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కస్తూరిభా కళా క్షేత్రంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్చీఫ్ ట్రాన్స్ ప్లాంట్ కో ఆర్డినేటర్, ఏపీ జీవన్ ధాన్ డాక్టర్ రాంబాబు, నగర పాలక సంస్థ కమీషనర్ నందన్,అపోలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్,మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ రంజిత్ రెడ్డి,కిమ్స్ సీఈ ఓ డాక్టర్ సతీష్ తదితరులు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అంగధాన్ జన జాగృతి అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవయవదానంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు . ప్రజల్లో వున్న అపోహలను తొలగించడం కోసం, అవయవ దానంతో ఎంతో మంది అమూల్యమైన ప్రాణాలు కాపాడేందుకు అన్ని వర్గాలను చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలునిర్వహించడంజరుగుతుందన్నారు. అందులో భాగంగా నగరంలోని అపోలో హాస్పిటల్ లో ఏ సీ ఎస్ ఆర్ కళాశాల హాస్పిటల్ లో వైద్యులు, నర్సులు, కో ఆర్డినేటర్లకు బ్రెయిన్ డెడ్ అంటే ఏమిటి అవయవ దానాన్ని చట్టబద్ధంగా ఏవిధంగా చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింద న్నారు.అవయవ దానం యొక్క ప్రాధాన్యత ను గుర్తించి ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. మాధవి, అపోలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు, నారాయణ హాస్పిటల్ ఏజిఎం ఏసీ శేఖర్ రెడ్డి, అపోలో,మెడికవర్, నారాయణ, కిమ్స్, జిజి హెచ్ హాస్పిటల్ వైద్యులు, నర్సులు, పలువురు ప్రముఖులు,పీఎంపీలు, పారామెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలు

విశాలాంధ్ర-నెల్లూరు: తోటపల్లి గూడూరు మండలంలోని వెంకన్న పాలెం అంగన్వాడీ సెంటర్లో శనివారం అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవం కార్యక్రమం సూపర్వైజర్ బి రమణి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాల ద్వారా పరిపూర్ణ పోషకాలు లభిస్తాయని తెలిపారు. సాధ్యమైనంతవరకు తల్లిపాల బలంతోనే వాళ్ళ జీవితం రోగనిరోధకత పెరిగే అవకాశాలు నూటికి 100% ఉంటాయని తెలిపారు టీకాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రమ్య అంగనవాడి కార్యకర్తలు ది దేవసేన,మదిరి సురేఖ, కె నాగరాజమ్మ మరియు తల్లులుపాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటి, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332